సాక్షి కృష్ణాజిల్లా

సోమవారం । 27 । జనవరి । 2025



దుర్గమ్మ సేవలో..

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మను గవర్నర్ కార్యదర్శి హరిజవహర్‌లాల్ ఆదివారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.



మహోత్సవాలు ప్రారంభం

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఎదుట బైబిల్ మిషన్ మహోత్సవాలు ఆదివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ▸8లో

నేడు కలెక్టరేట్‌లో 'మీ కోసం'



చిలకలపూడి(మచిలీపట్నం): కలెక్టరేట్‌లో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (మీ కోసం) కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ డీకే బాలాజీ ఆదివారం తెలిపారు. ప్రజలు ఈ నదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

న్యూస్‌రీల్

కార్తికేయుని సన్నిధిలో కోలాహలం



మోపిదేవి: స్థానిక శ్రీవల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామివారి ఆలయం భక్తులతో కోలాహలంగా మారింది. ఆదివారం కావడంతో ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తజనంతో తెల్లవారుజాము నుంచే క్యూలైనులో భక్తులు నిరీక్షించారు. నాగపుట్ట, నాగమల్లి వృక్షం, పొంగళ్లశాల వద్ద భక్తుల రద్దీ ఏర్పడింది. ఆలయ డీసీ దాసరి శ్రీరామ వరప్రసాదరావు ఆధ్వర్యంలో ఆలయ అధికారులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

108లో ఉద్యోగాలకు దరఖాస్తులు

గుడివాడ టౌన్: 108 వాహనంలో ఖాళీగా ఉన్న పైలెట్(డ్రైవర్), ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్(ఈఎంటీ) పోస్టులకు ఈనెల 28న ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు జిల్లా మేనేజర్ హరీష్‌రెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. జీఎస్‌ఎం, బీఎస్సీ నర్సింగ్, బయో టెక్నాలజీ, బీఎస్సీ లైఫ్ నర్సింగ్, బీ ఫార్మసీ కోర్సులు పూర్తి చేసినవారు ఈఎంటీ పోస్టులకు అర్హులన్నారు. డ్రైవర్ పోస్టుకు 10వ తరగతి ఉత్తీర్ణత కలిగి హెవీ లైసెన్స్ కలిగి 35 ఏళ్ల లోపు వయస్సుగల వారు అర్హులన్నారు. ఆసక్తి గలవారు 7901240703, 8919197050ను సంప్రదించాలని కోరారు.

ఏకగ్రీవంగా ఎన్నిక



కంకిపాడు: ఏపీ ఆర్‌బీకే బీజెడ్‌సీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఉమ్మడి కృష్ణా జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక పట్టణంలో ఆదివారం జరిగింది. రాష్ట్ర శాఖ అధ్యక్షుడు బచ్చులకూరి రాంబాబు, కార్యవర్గ ప్రతినిధుల ఆధ్వర్యంలో కార్యవర్గ ఎన్నిక ప్రక్రియ నిర్వహించారు. ఉమ్మడి కృష్ణా జిల్లా వీఏఏ అధ్యక్షుడిగా యార్లగడ్డ రాజేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా కంకిపాటి సురేష్, ఉపాధ్యక్షుడిగా జుజ్జవరపు నృపేన్‌చక్రవర్తి, మహిళా కార్యదర్శిగా ఎస్.విజయలక్ష్మి, కోశాధికారిగా పూర్ణ, కార్యవర్గ సభ్యులుగా ఉప్పు శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

టెక్నీషియన్స్ అసోసియేషన్ కార్యవర్గం..

మధురానగర్(విజయవాడసెంట్రల్): ఏపీ ప్రైవేటు మెడికల్ ల్యాబొరేటరీస్ అండ్ రేడియోలాజికల్ టెక్నీషియన్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఆదివారం ఏకగ్రీవం అయ్యింది. విజయవాడ గాయత్రి కన్వెన్షన్‌లో ఆదివారం జరిగిన రాష్ట్రస్థాయి సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన కమిటీ రాష్ట్ర అధ్యక్షుడిగా వీఎస్‌డీఎస్‌ఎస్ మూర్తి (విజయవాడ), కార్యదర్శిగా కేవీ శ్రీకిరణ్ (రాజమండ్రి), ప్రధాన కార్యదర్శిగా పీఎం శర్మ (కృష్ణాజిల్లా), ఉపాధ్యక్షుడిగా ఎంవీ నవీన్‌కుమార్ (అనంతపురం), కోశాధికారిగా టీఎల్ నారాయణ(పాలకొల్లు), ఆర్గనైజింగ్ సెక్రటరీ అడ్మిన్‌గా టి. శ్రీహరిబాబు(గుంటూరు), ఆర్గనైజింగ్ సెక్రటరీ రెవెన్యూగా విల్సన్ (అనంతపురం)తో పాటు ప్రతి జిల్లా నుంచి ఇద్దరు జాయింట్ సెక్రటరీలు, ఇద్దరు ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌ను ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గ సభ్యులతో నవీన్‌కుమార్ ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన అధ్యక్షుడు మూర్తి మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంటామని, నూతన పరిజ్ఞానాన్ని టెక్నీషియన్స్‌కు అందించేందుకు కృషి చేస్తామని చెప్పారు.

పలు ఎక్స్‌ప్రెస్ రైళ్లకు నంబూరులో హాల్టింగ్

రైల్వేస్టేషన్(విజయవాడసెంట్రల్): గుంటూరులోని కాజాలో జరిగే బైబిల్ మిషన్ సదస్సుకు వచ్చే ప్రయాణికుల సౌకర్యార్థం పలు ఎక్స్‌ప్రెస్ రైళ్లకు నంబూరు స్టేషన్‌లో రెండు నిమిషాల పాటు తాత్కాలిక హాల్టింగ్ కల్పించినట్లు రైల్వే అధికారులు తెలిపారు. ఈ నెల 26 నుంచి 29 వరకు నర్సాపూర్-గుంటూరు ఎక్స్‌ప్రెస్ (17281), సికింద్రాబాద్-భువనేశ్వర్ ఎక్స్‌ప్రెస్ (17015) ఎక్స్‌ప్రెస్ రైళ్లు నంబూరు స్టేషన్‌లో ఆగనున్నాయి. అలాగే ప్రయాణికుల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్ కాకినాడ టౌన్-గుంటూరు మధ్య ప్రత్యేక అన్ రిజర్వ్‌డ్ రైలును (ప్యాసింజర్) నడపనున్నట్లు అధికారులు ప్రకటించారు. కాకినాడ టౌన్-గుంటూరు ప్రత్యేక రైలు (07223) ఈ నెల 26న ఉదయం 5.30 గంటలకు కాకినాడ టౌన్‌లో బయలుదేరి, అదే రోజు మధ్యాహ్నం 12.50 గంటలకు గుంటూరు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో ఈ రైలు (07224) ఈ నెల 29న మధ్యాహ్నం 1.30 గంటలకు గుంటూరులో బయలుదేరి, రాత్రి 8.40 గంటలకు కాకినాడ టౌన్ చేరుకుంటుంది. అన్ని స్టేషన్లలో ఒక నిమిషం పాటు హాల్టింగ్ కల్పించారు.

భారతదేశ సమున్నత కీర్తిని, త్రివర్ణ జెండా స్ఫూర్తిని చాటేలా 76వ గణతంత్ర దినోత్సవాన్ని వాడవాడలా నిర్వహించారు. స్వాతంత్య్ర సమరయోధుల త్యాగాలను స్మరిస్తూ.. స్వేచ్ఛా భారతంలో ఉన్నతంగా జీవించేందుకు హక్కులు కల్పించిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌ను కొనియాడారు. మచిలీపట్నంలోని పరేడ్ గ్రౌండ్‌లో కలెక్టర్ డీకే బాలాజీ జెండా ఎగురవేశారు. సాయుధ దళాల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించగా.. శకటాలు వీక్షకులను ఆలోచింపజేశాయి.

త్రివర్ణం.. మన గర్వం

వాడవాడలా ఉప్పొంగిన జాతీయతా భావం



జెండా ఎగురవేస్తున్న కలెక్టర్ డీకే బాలాజీ, చిత్రంలో ఎస్పీ గంగాధరరావు తదితరులు



నృత్య ప్రదర్శన చేస్తున్న లేడీయాంప్తిల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు

- ఘనంగా గణతంత్ర దినోత్సవం
- పరేడ్ గ్రౌండ్‌లో జెండా ఆవిష్కరించిన కలెక్టర్ డీకే బాలాజీ
- జిల్లాలో అభివృద్ధిపై ప్రసంగం
- హాజరైన ప్రజా ప్రతినిధులు, అధికారులు
- ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు

సాక్షి, మచిలీపట్నం: ఎందరో మహానుభావుల ప్రాణ త్యాగ ఫలితంగా ఆంగ్లేయుల నుంచి దేశానికి విముక్తి కలిగిందని కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా స్థానిక పరేడ్ గ్రౌండ్‌లో జాతీయ జెండా ఆవిష్కరించారు. జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశం కోసం పోరాడిన వారి త్యాగాలను మరువరాదన్నారు. 1950 జనవరి 26న గణతంత్ర దేశంగా ఆవిర్భవించిందని, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రాసిన రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్దదని అన్నారు. ప్రజలు స్వేచ్ఛగా జీవించేందుకు హక్కులు కల్పించిన రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, ఇతర అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లాకు ఘన కీర్తి..

కృష్ణా జిల్లాకు ఘన కీర్తి ఉందని కలెక్టర్ చెప్పారు. స్వాతంత్య్రం కోసం పోరాడిన అయ్యదేవర కాళేశ్వరరావు, త్రిపురనేని రామస్వామిచౌదరి, డాక్టర్ భోగరాజు పట్టాభి, రఘుపతి వెంకట రత్నంనాయుడు, తోట నరసయ్య నాయుడు, జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య తదితరులు జిల్లా వాసులేనని గుర్తు చేశారు. 2047 నాటికి స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దేందుకు, జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రతి ఒక్కరి సహకారం కావాలని కోరారు.

➡ భూ వివాదాలను పరిష్కరించేందుకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని, ఇందులో 4,874 అర్జీలు రాగా 3,478 పరిష్కరించామన్నారు. 502 గ్రామాల్లో రీసర్వే చేస్తుండగా 290 గ్రామాల్లో 2.93 లక్షల ఎకరాల సర్వే పూర్తయ్యిందన్నారు. ఉచిత ఇసుక కోసం 8 మాన్యువల్ ఓపెన్ సాండ్ రీచ్‌ల ద్వారా 22,092 మెట్రిక్ టన్నుల ఇసుక అందించామన్నారు.

➡ పంట సాగు వివరాలు ఈ-పంట యాప్‌లో నమోదు చేస్తున్నామని, ఈ ఏడాది ఖరీఫ్‌లో 3,85,258 ఎకరాలు, రబీలో 1,41,264 ఎకరాలు నమోదు చేశామన్నారు. 2024-25లో రూ.5,86 కోట్లు, రబీలో రూ.2,142 కోట్ల పంట రుణాలు అందించినట్లు తెలిపారు. గత ఆగస్టులో కురిసిన అధిక వర్షాలు, వరదలకు పంట నష్టపోయిన 40,559 మంది రైతులకు రూ.60.06 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ జమ చేశామని, ఉద్యాన పంటలకు ప్రోత్సాహం, ధాన్యం కొనుగోలు, పశు సంపద వృద్ధికి చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

➡ ఉపాధి హామీ పథకం కింద ఈ ఏడాది 61.68 లక్షల పని దినాలు కల్పించి, రూ.161.21కోట్లు కూలీలకు వేతనాల చెల్లింపు, గ్రామాల్లో సీసీ రోడ్లు, గోకులాలు, కాంపౌండ్ వాల్స్, శ్మశానాల అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. పంచాయతీ రాజ్ శాఖ రూ.143.72 కోట్లతో 1,932 సీసీ రోడ్లు మంజూరు చేయగా, 1,379 రోడ్లు పూర్తయినట్లు వెల్లడించారు.



➡ ఎన్టీఆర్ భరోసా కింద అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్ అందిస్తున్నామని, జిల్లాలో 2.36లక్షల మందికి రూ.101.33 కోట్లు, 96,282 డ్వాక్రా మహిళలకు రూ.750 కోట్ల బ్యాంకు లింకేజి రుణాలు మంజూరు చేశామన్నారు.

➡ 1,707 అంగన్‌వాడీ కేంద్రాలతో సేవలు అందిస్తున్నామని, దీపం-2 పథకం కింద మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తున్నామని, ఇప్పటికి 3,14,772 మంది లబ్ధిదారులకు రూ.25.25కోట్ల సబ్సిడీ జమ చేశామన్నారు.

➡ డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం 1,349 పాఠశాలల్లో రూ.21.44 కోట్లతో 85,872 మంది విద్యార్థులు లబ్ధిపొందుతున్నారన్నారు.

➡ మచిలీపట్నంలోని పింగళి వెంకయ్య ప్రభుత్వ వైద్య కళాశాలలో 2023లో 150మందితో మొదటి బ్యాచ్, 2024లో 150 మందితో రెండో బ్యాచ్ అడ్మిషన్లు పొందారన్నారు.

➡ రూ.318.67 కోట్లతో 222 ఆర్‌అండ్‌బీ రోడ్ల పనులు మంజూరు కాగా 66 పనులు పూర్తయ్యాయని, కృష్ణానదిపై ఏటిమొగ-ఎదురు మొండి దీవులను కలుపుతూ హై లెవెల్ వంతెన నిర్మాణానికి రూ.109కోట్లు మంజూరైనట్లు చెప్పారు. రూ.102 కోట్లతో 3,179 సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ఏర్పాటు చేయగా 9,774 మంది ఉపాధి పొందుతున్నారన్నారు.

➡ మచిలీపట్నం ఓడరేవు పనులు 2025 అక్టోబర్ నాటికి తొలిదశలో 4 బెర్తులు పూర్తి చేసే లక్ష్యంతో శరవేగంగా జరుగుతున్నాయని, గన్నవరం విమానాశ్రయం అంతర్జాతీయ స్థాయి విస్తరణలో భాగంగా 897 ఎకరాల్లో రూ.611 కోట్లతో వృద్ధి పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు.

➡ టూరిజం సర్క్యూట్స్ ఏర్పాటుకు నివేదిక సిద్ధం చేస్తున్నామని, మంగినపూడి బీచ్‌లో గ్రీనరీ, రిసార్ట్స్, పార్కింగ్, ఫుడ్ కోర్టు, అడ్వెంచర్ స్పోర్ట్స్, లగ్జరీ సూట్స్ ఏర్పాటుకు 84 ఎకరాలు సేకరించామన్నారు.



ముువ్వన్నెల రెపరెపలు..
సాంస్కృతిక కార్యక్రమంలో చిన్నారుల ప్రదర్శనలు

ఆకట్టుకున్న శకటాల ప్రదర్శన



మొదటి బహుమతి సాధించిన వ్యవసాయశాఖ శకటం ఇదే..

కోనేరుసెంటర్: వివిధ శాఖలకు సంబంధించి జిల్లాలో సాధించిన ప్రగతిని తెలియజేస్తూ ప్రదర్శించిన శకటాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ శకటాల ప్రదర్శనలో వ్యవసాయశాఖ ఏర్పాటు చేసిన శకటానికి ప్రథమ, డీఆర్‌డీఏ శకటానికి ద్వితీయ, విద్యాశాఖకు తృతీయ బహుమతులు లభించాయి.

విద్యార్థుల ప్రదర్శనలు అదరహో..

వేడుకలలో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఉత్తమ ప్రదర్శన కనబరిచిన నిర్మలా హై స్కూల్ మొదటి బహుమతి పొందగా, సెయింట్ జాన్స్ హై స్కూల్ ద్వితీయ, ఎస్వీ ఇంగ్లిష్ మీడియం హై స్కూల్ తృతీయ బహుమతులను గెలుచుకున్నాయి. శకటాలతో పాటు సాంస్కృతిక ప్రదర్శనల్లో విజేతలతో కలెక్టర్ డీకే బాలాజీ, ఎస్పీ ఆర్ గంగధరరావు, జాయింట్ కలెక్టర్ గీతాంజలిశర్మలు బహుమతులను అందజేశారు.



సాంస్కృతిక కార్యక్రమాల్లో మొదటి బహుమతి సాధించిన నిర్మలా హై స్కూల్ విద్యార్థులకు బహుమతి ప్రదానం చేస్తున్న కలెక్టర్ డీకే బాలాజీ, ఎస్పీ గంగాధరరావు

కలెక్టరేట్‌లో..



మహనీయుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పిస్తున్న జేసీ, డీఆర్వో

కలెక్టరేట్‌లో 76వ గణతంత్ర వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ గీతాంజలిశర్మ జాతీయజెండాను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులు గీతాలాపన చేశారు. పోలీసుల నుంచి గౌరవవందనం స్వీకరించిన అనంతరం మహాత్మా గాంధీ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. డీఆర్వో కె. చంద్రశేఖరరావు, కేఆర్‌ఆర్‌సీ స్పెషల్ డెప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, కలెక్టరేట్ ఏవో వీరాంజనేయప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల త్యాగ ఫలితమే స్వాతంత్య్రం

జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణసారిక

చిలకలపూడి(మచిలీపట్నం): మహనీయుల త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్య్రం సిద్ధించిందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణసారిక అన్నారు. జిల్లా కోర్టు ప్రాంగణంలో న్యాయసేవాధికార సంస్థ కార్యాలయం వద్ద గణతంత్ర వేడుకల్లో భాగంగా జాతీయజెండాను ఎగురవేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఎందరో మహానుభావులు వారి ప్రాణాలను అర్పించి చేసిన కృషి, త్యాగాల ఫలితంగానే స్వాతంత్రం లభించిందన్నారు. 1950, జనవరి 26వ తేదీన గణతంత్ర దేశంగా ఆవిర్భవించిందన్నారు. భారత రాజ్యాంగం ప్రపంచంలో కల్లా అతి పెద్ద రాజ్యాంగ దేశమని, దాని వల్లే ప్రజలు స్వేచ్ఛగా జీవించడానికి హక్కులు వచ్చాయన్నారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు చిన్నంశెట్టి రాజు, కేవీ రామకృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



జాతీయజెండాను ఆవిష్కరిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణసారిక

రసవత్తరంగా సెపక్‌తక్రా పోటీలు

ఫైనల్స్‌కు చేరిన రాష్ట్ర బాలికల జట్టు

విజయవాడస్పోర్ట్స్: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(ఎస్‌జీఎఫ్‌ఐ) 68వ అండర్-14 జాతీయ బాల, బాలికల సెపక్‌తక్రా పోటీల్లో హోరాహోరీగా సాగుతున్నాయి. పటమట జెడ్పీ స్కూల్‌లో ఈ నెల 24వ తేదీన ప్రారంభమైన ఈ పోటీల్లో ముగింపు దశకు చేరాయి. ఆదివారం అత్యంత రసవత్తరంగా జరిగిన క్వార్టర్స్, సెమీ ఫైనల్స్‌లో ఆంధ్రప్రదేశ్ బాలికల జట్టు వీరోచితంగా పోరాడి ఫైనల్స్ చేరింది. క్వార్టర్ ఫైనల్స్‌లో తెలంగాణ జట్టును 15-5, 15-2 తేడాతో ఓడించి సెమీస్‌కు చేరింది. సెమీస్‌లో సైతం అద్భుతమైన క్రీడా నైపుణ్యంతో ఢిల్లీని 15-2, 15-3 తేడాతో ఢిల్లీని ఓడించి ఫైనల్స్‌కు చేరుకుంది. అదే విధంగా బాలికల క్వార్టర్ ఫైనల్‌లో మణిపూర్‌కి గుజరాత్‌పై మణిపూర్ 15-13, 9-15, 15-6 పాయింట్ల తేడాతో, తమిళనాడుపై బిహార్ 5-15, 2-15 తేడాతో, ఉత్తరప్రదేశ్‌పై ఢిల్లీ 11-15, 9-15 తేడాతో గెలిచి సెమీస్‌కు చేరాయి. బాలుర క్వార్టర్ ఫైనల్స్‌లో బిహార్‌పై పంజాబ్ 15-9, 15-7 తేడాతో, ఉత్తరప్రదేశ్‌పై మణిపూర్ 10-15, 7-15 తేడాతో, తమిళనాడుపై గుజరాత్ 15-4, 15-3పాయింట్ల తేడాతో గెలిచి సెమీ ఫైనల్ చేరాయి. బాల, బాలికల విభాగాల్లో సెమీ ఫైనల్ మ్యాచ్‌లు రాత్రి 10 గంటల వరకు కొనసాగాయి. నేటి ఉదయం తొమ్మిది గంటల నుంచి ఫైనల్ పోటీలు ప్రారంభమవుతాయని ఎస్‌జీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జి.భానుమూర్తిరాజు తెలిపారు.



క్వార్టర్ ఫైనల్స్‌లో తలపడుతున్న క్రీడాకారులు

దొడ్డిదారిన నల్ల చట్టాలు తెస్తున్న కేంద్రం

మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని మాజీ మంత్రి, ఏపీ రైతు సంఘాల సమన్వయ సమితి రాష్ట్ర కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వరరావు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా రైతులు, కార్మికులు ఎన్టీఆర్ జిల్లా విజయవాడలో ఆదివారం బైక్ ర్యాలీ నిర్వహించారు. రైల్వే స్టేషన్ నుంచి ఏలూరు లాకుల మీదుగా అలంకార్ సెంటర్‌లోని ధర్నా చౌక్ వరకు ర్యాలీ కొనసాగింది. అనంతరం ధర్నా చౌక్‌లో జరిగిన సభలో వడ్డే శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ.. దేశాన్ని, ప్రజాస్వామ్యాన్ని, లౌకికతత్వాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. ఏడాదిపాటు సాగిన రైతు ఉద్యమం సందర్భంగా ఇచ్చిన డిమాండ్లను పరిష్కరించలేదని కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. ఆనాడు రైతు ఉద్యమానికి తలవంచిన ప్రభుత్వం నల్లచట్టాలు విరమించుకున్నట్లు ప్రకటించిందని, తిరిగి దొడ్డిదారిన అవే నల్లచట్టాలను అమలు చేస్తోందని విమర్శించారు. నూతన మార్కెట్ విధానం, సహకార చట్టం, వ్యవసాయ సాంకేతిక చట్టం వంటివి పూర్తిగా కార్పొరేట్లకు అనుకూల చట్టాలని పేర్కొన్నారు. ఏ లక్ష్యాలు, ఉద్దేశంతో సహకార సంఘాలు ఏర్పాటయ్యాయో ఆ లక్ష్యం నెరవేరకపోగా అసలుకే ఎసరు పెట్టే చట్టాలను తీసుకొచ్చిందన్నారు. సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి వి.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ.. కేంద్రం నాలుగు లేబర్ కోడ్స్ అమలుకు పూనుకుందని, 29 కార్మిక చట్టాలను తుంగలో తొక్కిందని ధ్వజమెత్తారు. పనిగంటలు, పని దినాలు పెంచి కార్మికుల శ్రమను, ధనాన్ని దోచుకునే పన్నాగాలు పన్నిందన్నారు. ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.రవీంద్ర, ఇఫ్టూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.పోలారి, ఇఫ్టూ రాష్ట్ర నాయకుడు రామకృష్ణ, ఏపీ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.యలమందరావు, ఏఐటీయూసీ రాష్ట్ర నాయకుడు ఎం.వెంకటసుబ్బయ్య, సీఐటీయూ, రైతు సంఘాల నాయకులు పాల్గొన్నారు.



ధర్నాలో పాల్గొన్న వడ్డే శోభనాద్రీశ్వరరావు, రైతు సంఘాలు, కార్మిక సంఘాల ప్రతినిధులు

3న ఇంద్రకీలాద్రిపై శ్రీపంచమి వేడుకలు

సరస్వతీదేవిగా దుర్గమ్మ దర్శనం

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): క్రోధి నామ సంవత్సర మాఘ శుద్ధ పంచమి(శ్రీపంచమి)ని పురస్కరించుకుని ఫిబ్రవరి 3న ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ సన్నిధిలో ప్రత్యేక పూజలు, సరస్వతి యాగాన్ని నిర్వహించేందుకు వైదిక కమిటీ ఏర్పాట్లు చేస్తోంది. అమ్మవారి మూలవిరాట్‌ను సరస్వతీదేవిగా అలంకరించడంతో పాటు మహా మండపం ఆరో అంతస్తులో ఉత్సవమూర్తిని సరస్వతీదేవిగా అలంకరిస్తారు. రానున్న వార్షిక పరీక్షలలో విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని, పోటీ పరీక్షలలో మంచి ర్యాంక్ సాధించేలా విద్యార్థులను ఆలయ అర్చకులు ఆశీర్వదిస్తూ అమ్మవారి సన్నిధిలో ఉంచి పూజలు నిర్వహించిన పెన్ను, కంకణంతో పాటు చిన్న సైజు ఫొటో, కుంకుమ ప్రసాదాలను పంపిణీ చేస్తారు. దేవస్థాన యాగశాలలో సరస్వతి యాగాన్ని నిర్వహించేలా వైదిక కమిటీ ఏర్పాట్లు చేస్తోంది. సరస్వతీదేవి అలంకారంలో దుర్గమ్మను దర్శించుకునేందుకు పెద్ద ఎత్తున విద్యార్థులు తరలివచ్చే అవకాశం ఉండటంతో ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. విద్యార్థుల కోసం ప్రత్యేక క్యూలైన్లను ఏర్పాటు చేయడంతో పాటు ప్రధానాలయం వద్ద ముఖ మండప దర్శనానికి అనుమతిస్తారు. అమ్మవారి దర్శనానికి విచ్చేసే విద్యార్థులు తప్పనిసరిగా యూనిఫాం, స్కూల్, కాలేజీ గుర్తింపు కార్డును ధరించిన వారికి మాత్రమే పెన్నులను అందజేస్తారు.

ఈ నెల 30 నుంచి మాఘ మాసోత్సవాలు

ఈ నెల 30వ తేదీ నుంచి ఫిబ్రవరి 27వ తేదీ వరకు దుర్గమ్మ సన్నిధిలో మాఘ మాసోత్సవాలను నిర్వహించనున్నారు. మాఘమాసంలో ఆదివారం, ఏకాదశి, దశమి వంటి విశేష పర్వదినాల్లో సూర్యోపాసన సేవ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.



కలెక్టర్ డీకే బాలాజీ, ఎస్పీ గంగాధరరావు నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న జేసీ గీతాంజలిశర్మ

డీఆర్వో కె.చంద్రశేఖరరావు · బందరు ఆర్డీవో కె.స్వాతి · గుడివాడ ఆర్డీవో జి.బాలసుబ్రహ్మణ్యం · ఉయ్యూరు ఆర్డీవో బి.సంపత్‌హేలశారోన్ · కేఆర్ఆర్‌సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.శ్రీదేవి · డీపీవో జె.అరుణ · మెప్మా పీడీ పి.సాయిబాబు · జెడ్పీ సీఈవో కె.కన్నమనాయుడు · డీఎస్‌వో వి.పార్వతి · డ్వామా పీడీ ఎన్‌వీ శివప్రసాద్ · డీఈవో పీవీజే రామారావు · బందరు డీవైఈవో శేఖర్‌సింగ్ · హౌసింగ్ పీడీ ఎస్ వెంకట్రావు

డ్రెయినేజీ ఈఈ సీహెచ్ గోపీనాథ్ · డీఐ పీఆర్వో ఎస్‌వీ మోహనరావు · మార్కెటింగ్ ఏడీ ఎల్ నిత్యానందం · మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ జి.మురళీకిషోర్ · జిల్లా గిరిజన సంక్షేమాధికారి ఎం.ఫణిదూర్జటి · సాంఘిక సంక్షేమశాఖ డీడీ షేక్ షాహిద్‌బాబు · సర్వేశాఖ ఏడీ ఎం.జోషిలా · వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్ ఎండీ హాజీబేగ్ · ఆర్అండ్‌బీ ఎస్.లోకేశ్వరరావు · బీసీ వెల్ఫేర్ అధికారి జి.రమేష్ · జిల్లా పరిశ్రమల అధికారి ఆర్.వెంకట్రావు · జిల్లా పర్యాటకశాఖాధికారి జి.రామలక్ష్మణ్ · మచిలీపట్నం కమిషనర్ సీహెచ్‌వీవీఎస్ బాపిరాజు

పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ పి.శ్రీనివాసరావు · ఏపీఈ డబ్ల్యుఐడీసీ ఎన్.రాయన్న · ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ సీహెచ్ గోపాలకృష్ణ · జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పి.నరేష్‌కుమార్ · లీడ్ బ్యాంక్ మేనేజర్ సి.రవీంద్రారెడ్డి · సీపీవో జి.గణేష్‌కృష్ణ · జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి అబ్దుల్‌రబ్బానీ · జిల్లా మైక్రో ఇరిగేషన్ అధికారి జి.విజయలక్ష్మి · జిల్లా ప్రజారవాణాధికారి వాణిశ్రీ · ఎన్ఐసీ అధికారి వి.సెల్వినా · జిల్లా రవాణాశాఖాధికారి జి.స్వర్ణశ్రీనివాసనాయక్ · ఉయ్యూరు నగరపంచాయతీ కమిషనర్ పి.వెంకటేశ్వరరావు · ఏపీసీపీడీసీఎల్ ఎస్ఈ ఎం.సత్యానందం · కలెక్టర్ కార్యాలయ సబార్డినేట్ ఎస్.అచ్చెమ్మ · డివిజనల్ కోఆపరేటివ్ ఆఫీసర్ వి.వి. ఫణికుమార్ · పంచాయతీరాజ్ ఎస్ఈ రమణారావు · పశుసంవర్ధకశాఖ జిల్లా అధికారి చిననరసింహులు

ఆర్ఐవో పీజీ సాల్మన్‌రాజు · కలెక్టరేట్ డిప్యూటీ తహసీల్దార్ ఎంవీ సురేంద్ర · కలెక్టర్ పేషీ కంప్యూటర్ ఆపరేటర్ పి.దుర్గాప్రవీణ్ · కలెక్టరేట్ జూనియర్ అసిస్టెంట్ ఎం.లోకేష్ · డీఆర్వో కార్యాలయ ఆఫీస్ సబార్డినేట్ జి.రాజకుమార్ · కలెక్టర్ కార్యాలయ సబార్డినేటర్ ఎ.బేబి · గొల్లపల్లి జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం కె.ఎస్.జగదీశ్వరరావు · కలెక్టరేట్ ఏవో సీహెచ్ వీరాంజనేయప్రసాద్ · పెడ్డింగనర్ సూపరింటెండెంట్ బి.మురళీకృష్ణ · డిప్యూటీ తహసీల్దార్ వి.సుభాష్‌చంద్ర · ఆర్ఐ టి.శేఖర్ · ఆర్డీవో డ్రైవర్ అర్జునరావు · కలెక్టరేట్ సీనియర్ అసిస్టెంట్ ఎస్.ఈశ్వరబాము · కలెక్టరేట్ సీనియర్ అసిస్టెంట్ పి.కరుణమయి · కలెక్టరేట్ సీనియర్ అసిస్టెంట్ ఎండీ షకీలాబేగం · కలెక్టరేట్ జూనియర్ అసిస్టెంట్ పి.జరీనాబేగం · కలెక్టర్ కంప్యూటర్ ఆపరేటర్ బి.ఫణీంద్ర

ప్రతిభకు పురస్కారం

76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం మచిలీపట్నంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన కార్యక్రమంలో విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన అధికారులు, వివిధ స్థాయిల్లో ఉన్న సిబ్బందికి పురస్కారాలను అందజేశారు. జిల్లా వ్యాప్తంగా 541 మందికి కలెక్టర్ డీకే బాలాజీ, ఎస్పీ ఆర్.గంగాధరరావు ప్రశంసాపత్రాలను అందజేసి, సత్కరించారు. మరింత కష్టపడి పనిచేసి ప్రజలకు సేవలందించాలని సిబ్బందిని కలెక్టర్ కోరారు.

– చిలకలపూడి(మచిలీపట్నం)

కలెక్టరేట్ ఆఫీస్ సబార్డినేట్ కె.విజయ్ · జేసీ సీసీ అరవింద్ · జేసీ కార్యాలయ సబార్డినేట్ జి.నాగపవన్‌కుమార్ · బందరు ఆర్డీవో కార్యాలయ ఈ-డివిజనల్ మేనేజర్ డి.బాబ్‌బాబు · బందరు ఆర్డీవో కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ బి.ఆశీర్

డిప్యూటీ తహసీల్దార్ టి.సత్యనారాయణ · డిప్యూటీ తహసీల్దార్ ఎస్.హాఫీజా · ఆర్డీవో కార్యాలయ ఆఫీస్ సబార్డినేట్ ఎస్.జయలక్ష్మి · పెడన తహసీల్దార్ కార్యాలయ ఆఫీస్ సబార్డినేట్ ఎస్.మస్తాన్ · బందరు పాత తహసీల్దార్ పి.మధుసూదనరావు

గన్నవరం తహసీల్దార్ కేవీ శివయ్య · నందివాడ డిప్యూటీ తహసీల్దార్ డీఎన్ మల్లిక · పీడీఎస్ డీటీ కె.సుభాన్‌బి · డీఎస్‌వో కార్యాలయ ఆఫీస్ సబార్డినేట్ ఎస్.రాము · డివిజనల్ పీఆర్వో ఎస్.శ్రీనివాసరావు · అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ డ్వామా కె.మోహనరావు · డ్వామా పీడీ సీసీ ఐఆర్‌వీ ప్రసాద్‌బాబు · ఆర్టీసీ డ్రైవర్ బిక్షాలరావు · సమగ్ర శిక్ష కమ్యూనిటీ మొబలైజర్ టి.రమేష్ · టిడ్కో సీఐటీసీ సి.నాగరాజు · డీఆర్డీఏ ఏపీవో డీకే సతీష్‌కుమార్ · బందరు ఎంఈవో ఎంవీఎస్‌డీ ప్రసాద్ · సోషల్ వెల్ఫేర్ సీనియర్ అసిస్టెంట్ ఎం.కృష్ణకుమార్ · బ్లడ్ డోనర్ ఎన్.ఫణి · ఈ రమణమ్మ, ఉమెన్ సీఐ, సీసీఎస్ · వి.శ్రీనివాసరావు, సీఐ, ఎస్‌బీ · కె.వి.ఎస్ ప్రసాద్, సీఐ, సీసీఎస్ బందరు

పి.కృష్ణరాజు, ఆర్ఐ డీటీసీ బందరు · కె.నాగరాజు, ఎస్సై బందరు రూరల్ · ఎండీ మస్తాన్‌ఖాన్, ఎస్సై మహిళా పీఎస్ · కె.బలరామ్, ఎస్సై, సీసీఎస్ · లంకోజీ హీరాలాల్‌నాయుడు, ఏఎస్సై · జె.శ్రీనివాస్, ఏఎస్సై, సీసీఎస్, బందరు · సీహెచ్ సత్యనారాయణ, ఏఎస్సై, ట్రాఫిక్ బందరు · బి.భద్రు, ఏఆర్ ఎస్సై · ఎండీ షంషీర్, ఏఆర్ఎస్సై · ఏ హేమానంద్, ఏఎస్సై, డీఎస్‌బీ · కె.సురేష్, హెచ్‌సీ · డి.సుధాకర్, హెచ్‌సీ · ఎండీ రెజ్వాన్, ఏఆర్ హెచ్‌సీ · కె.సుధీర్, ఏఆర్ హెచ్‌సీ · ఎస్‌కే ఇబ్రహీం, ఏఆర్‌హెచ్‌సీ · వి.చంద్రమోహన్, హెచ్‌సీ · ఎండీ అక్బర్‌పాషా, హెచ్‌సీ

టి.ఎన్ సుబ్బారావు, హెచ్‌సీ · బచ్చు శ్రీనిధి, హెచ్‌సీ · జె.ఆర్.మనోజ్‌కుమార్, అసిస్టెంట్ డీపీవో · సీహెచ్‌వీవీఎస్ ఆర్ ప్రసాద్, డీపీవో సూపరింటెండెంట్ · వి.ప్రభాకరరావు, జూ.అసిస్టెంట్ · కె.వెంకటరమణ, టైపిస్ట్, డీపీవో · పి.దొరబాబు, పీసీ · పి.శ్రీను, పీసీ · జబీవుల్లా బాషా, పీసీ · జి.రామకృష్ణ, పీసీ · వి.లక్ష్మి, డబ్ల్యూపీసీ · కె.రామమనోహరరావు, పీసీ · షేక్‌అబ్బాస్, పీసీ · సీహెచ్ శివాజీ, పీసీ · ఎస్.రాజా, పీసీ · సురేష్‌రెడ్డి, సీఐ మెరైన్ · వి.జగదీష్‌చంద్రబోస్, ఎస్సై మెరైన్

సీనియర్స్ వర్సెస్ జూనియర్స్

- బందరు మెడికల్ కళాశాలలో విద్యార్థుల కొట్లాట
- రంగంలోకి దిగిన బందరు రూరల్ పోలీసులు
- విద్యార్థుల మధ్య పంచాయితీ చేసిన యాజమాన్యం

కోనేరుసెంటర్(మచిలీపట్నం): కృష్ణా జిల్లా కేంద్రమైన మచిలీపట్నం ప్రభుత్వ మెడికల్ కళాశాలలో విద్యార్థుల మధ్య జరిగిన స్వల్పపాటి వివాదం ఘర్షణకు దారి తీసింది. ఈ విషయం తెలుసుకున్న కళాశాల యాజమాన్యం హుటాహుటిన కళాశాలకు పరుగులు పెట్టి గుట్టు చప్పుడు కాకుండా విద్యార్థుల మధ్య పంచాయితీ చేసింది. విషయం కాస్తా ఆ నోటా ఈ నోటా బయటికి పొక్కటంతో సమాచారం అందుకున్న పోలీసులు కళాశాల వద్దకు చేరుకుని ఘటనపై ఆరా తీస్తుండగా కాలేజీ యాజమాన్యం స్పందించి విషయాన్ని తామే సర్దుబాటు చేసుకుంటామని విజ్ఞప్తి చేయడంతో పోలీసులు వెనక్కి వెళ్లిపోయారు. కళాశాలకు చెందిన విద్యార్థులు పలువురు ఆదివారం కళాశాలకు సమీపంలోని గ్రౌండ్‌లో క్రికెట్ ఆడుతుండగా అందులో ఓ జూనియర్ విద్యార్థికి ఇంటి నుంచి ఫోన్ వచ్చింది. ఆ విద్యార్థి ఫీల్డింగ్ వదిలి ఫోన్‌లో మాట్లాడుతుండటంతో సీనియర్ విద్యార్థులు అతడిని మందలించారు. దీంతో జూనియర్లు, సీనియర్లకు మధ్య వాగ్వాదం జరిగింది. ఈ ఘటనను అవమానంగా భావించిన జూనియర్ విద్యార్థి ఇంట్లో వాళ్లకు ఫోన్ చేసి సీనియర్లు తనపై దాడికి పాల్పడుతున్నారంటూ చెప్పాడు. దీంతో అతని కుటుంబ సభ్యులు అప్పటికప్పుడు బందరు చేరుకుని మందలించిన విద్యార్థులపై దాడికి దిగారు.

దీంతో జూనియర్లు, సీనియర్ల మధ్య కళాశాల ఎదుట స్వల్పపాటి కొట్లాట జరిగింది. విషయం తెలుసుకున్న పలువురు అధ్యాపకులు కళాశాల వద్దకు చేరుకుని రెండు వర్గాల మధ్య సర్దుబాటు చేసేందుకు యత్నిస్తుండగా విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకున్నారు. పోలీసులకు కళాశాల యాజమాన్యం సర్దిచెప్పి అక్కడి నుంచి పంపేసినట్లు సమాచారం. ప్రిన్సిపాల్ అందుబాటులో లేకపోవడంతో సోమవారం ఆయన సమక్షంలో విద్యార్థుల మధ్య సమస్య పునరావృతం కాకుండా రాజీ చేయడానికి ప్రయత్నం చేస్తున్నట్లు సమాచారం.

బైబిల్ మిషన్ మహోత్సవాలు ప్రారంభం

పెదకాకాని: ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఎదుట బైబిల్ మిషన్ మహోత్సవాలు ఆదివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలు నాలుగురోజులపాటు జరగనున్నాయి. రాష్ట్ర నలుమూలలతోపాటు పలు రాష్ట్రాల నుంచి భక్తులు తరలివచ్చారు. తొలుత కాకాని స్వస్తిశాల సంగీత బృంద సభ్యులు ప్రత్యేక క్రైస్తవ భక్తి కీర్తనలు ఆలపించి భక్తులను మంత్రముగ్ధులను చేశారు. అనంతరం మహోత్సవాల కన్వీనర్ రెవరెండ్ జె శామ్యేల్ కిరణ్ వాక్యోపదేశం చేశారు. క్రీస్తు బోధనలను వివరించారు. బైబిల్ మిషన్ సెక్రటరీ రెవరెండ్ కె.ప్రశాంత్ కుమార్, రెవరెండ్ రాజు, రెవరెండ్ పి.ప్రకాష్ ఓనేసం, రెవరెండ్ సత్య ప్రకాష్, రెవరెండ్ డాక్టర్ డేనియల్ దినకర్‌లు దైవ సందేశాలు అందించారు. రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు, కర్ణాటక, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్, కేరళ, బిహార్, పశ్చిమబెంగాల్ తదితర రాష్ట్రాలతోపాటు విదేశాల నుంచి భక్తులు తరలివచ్చారు. దీంతో మహోత్సవాల ప్రాంగణం కిక్కిరిసిపోయింది.

దుర్గమ్మపై రచనలను ప్రోత్సహిస్తాం

ఆలయ ప్రాంగణంలో కనకదుర్గమ్మపై పాట ఆవిష్కరణ



పాటను ఆవిష్కరిస్తున్న దేవదాయ శాఖ కమిషనర్ రామచంద్రమోహన్, రచయిత శంకర నారాయణ

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ ఆలయ విశిష్టత, అమ్మవారి వైభవంపై వచ్చే రచనలను ప్రోత్సహిస్తామని దేవదాయ శాఖ కమిషనర్ రామచంద్రమోహన్ పేర్కొన్నారు. శ్రీదుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం ఇంద్రకీలాద్రిపై పాత్రికేయుడు, హాస్య బ్రహ్మ శంకర నారాయణ రచించిన కనకదుర్గమ్మ పాటను ఆదివారం ఆలయ ప్రాంగణంలోని ఈవో చాంబర్‌లో ఆవిష్కరించారు. గీత రచయిత శంకర నారాయణ అమ్మవారి కనకదుర్గ శతకాన్ని చూపగా కమిషనర్ సంతోషాన్ని వ్యక్తం చేశారు. పాటను తానే స్వరపరిచినట్లు శంకర నారాయణ వివరించగా, పాటను రాయారావు విశ్వేశ్వర్‌రావు గానం చేయగా, దోర్బల లిఖిత, రాయారావు వివానీ సంగీతాన్ని ఇచ్చారు. అమ్మవారిపై ఎవరు రచనలు చేసినా తాను ప్రోత్సహిస్తానని కమిషనర్ పేర్కొన్నారు. అనంతరం శంకర నారాయణతో పాటు పాట ఆవిష్కరణకు విచ్చేసిన వారికి ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం కల్పించగా, అధికారులు ప్రసాదాలను అందించారు. కార్యక్రమంలో ఆలయ స్థానాచార్య విష్ణుభట్ల శివప్రసాద్ శర్మ, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

దుర్గమ్మ సన్నిధిలో సూర్యోపాసన సేవ



సూర్య భగవానుడికి పూజలు చేస్తున్న అర్చకులు

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ సన్నిధిలో ఆదివారం సూర్యోపాసన సేవ జరిగింది. లోక కల్యాణార్థం, సర్వ మానవాళికి సంపూర్ణ ఆరోగ్యాన్ని కాంక్షిస్తూ ప్రతి ఆదివారం అమ్మవారి ఆలయంలో సూర్యభగవానుడికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని రాజగోపురం వద్ద సూర్య భగవానుడి చిత్రపటానికి అర్చకులు పూజలు చేశారు. అనంతరం సూర్యోపాసన సేవ, సూర్య నమస్కారాలు చేసి, ఉభయదాతలకు, భక్తులకు స్వామి వారి ప్రసాదాలను అందజేశారు. ఉభయ దాతలను ప్రత్యేక క్యూలైన్‌లో అమ్మవారి దర్శనానికి అనుమతించారు.

గంజాయి గుట్టు రట్టు చేసిన రోడ్డు ప్రమాదం

తిరువూరు: ఏ కొండూరు మండలం పోలిశెట్టిపాడు వద్ద జాతీయ రహదారిపై ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదం.. గంజాయి రవాణా గుట్టును రట్టు చేసింది. తిరువూరు నుంచి విజయవాడ వైపు ద్విచక్ర వాహనంపై ముగ్గురు యువకులు వెళ్తున్నారు. వారు ఎదురుగా వచ్చిన మరో ద్విచక్ర వాహనాన్ని అతివేగంగా ఢీకొట్టారు. బైక్‌పై ప్రయాణిస్తున్న భార్యాభర్తలు గాయపడగా 108 అంబులెన్సులో తిరువూరు ప్రభుత్వాస్పత్రికి వెళ్లారు. ప్రమాదానికి కారకులైన యువకుల వద్ద బ్యాగులో మూడు ప్యాకెట్ల గంజాయి, కత్తి లభ్యమైంది. దీనిపై స్థానికులు సమాచారాన్ని పోలీసులకు అందించగా వారు వచ్చేలోపు యువకులు పరారయ్యారు. ద్విచక్ర వాహనాన్ని, గంజాయి ప్యాకెట్లను పోలీసులు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.